వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 08 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-

## మరో మైలు రాయిదాటిన

# మహాలక్ష్మి పథకం

**ఇప్పటి వరకు 200 కోట్ల మంది ఉచిత ప్రయాణం**

- మహిళలకు బాసటగా మహాలక్ష్మీ
- ఆర్టీసీలో ఉచిత ప్రయాణ విలువ రూ.6,700 కోట్లు
- 200 కోట్లకు చేరిన జీరో టిక్కెట్లు
- నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ వేడుకలు



హైదరాబాద్‌బ్యూరో

ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 200 కోట్ల(జీరో టిక్కెట్లు) మంది మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. ఆ ఉచిత ప్రయాణాల విలువ రూ.6,700 కోట్లుగా ఉందని ప్రభుత్వం తెలిపింది. ఈ సొమ్మును విడతలవారీగా టీజీఎస్‌ఆర్టీసీకి అందిస్తున్నామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. 200 కోట్ల జీరో టిక్కెట్ల మైలురాయిని చేరిన సందర్భంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపోలు, 341 బస్టేషన్లలో సంబురాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి అధికారుల్ని ఆదేశించారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు అంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళల్లో ఆర్థిక స్వావలంబన పెరిగిందని ఆయన చెప్పారు. 2023 డిసెంబర్ 9 నుంచి ఈ పథకం రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వ్యాస రచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలు నిర్వహించాలని నిర్ణయించారు. మొదటి ఐదుగురు విజేతలకు పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు వంటి బహుమతుల్ని అందించనున్నారు.

**సీఎం అభినందనలు**

మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం 200 కోట్ల జీరో టికెట్ల మైలు రాయిని చేరుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఈ లక్ష్య సాధనలో తెలంగాణ ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. "18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయి ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉంది. ఈ పథకంలో లబ్ధిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు. పథకాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో భాగస్వాములైన ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు" అని సీఎం పేర్కొన్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 08 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



## ధన్‌ఖర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

- జగ్‌దీప్ ఆయురారోగ్యాలతో ఉండాలని మోదీ ఆకాంక్ష

న్యూఢిల్లీ,
ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయం హోంమంత్రిత్వ శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి సంబంధించి త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ రాజీనామా చేస్తున్నాట్లుగా ప్రకటించారు. అయితే ఆయన రాజీనామాపై ఎలాంటి అనుమానాలు ప్రభుత్వం

-మిగతా 3 లో

## ఉచితబస్సు ప్రయాణంలో

# రికార్డు

మరో మైలు రాయిదాటిన మహాలక్ష్మి పథకం..

### 200 కోట్ల మందికి ఉచిత ప్రయాణం


- ఆర్టీసీ డిపోల్లో నేడు సంబురాలు
- ఇప్పటి వరకు 200 కోట్ల మంది ఉచిత ప్రయాణం
- వాటి విలువ 6700 కోట్లు
- ప్రతి మహిళకు ఉచిత ప్రయాణంతో నెలకు నాలుగైదు వేలు ఆదా
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




హైదరాబాద్,
మహాలక్ష్మి పథకం మరో మైలు రాయి దాటిందని, ఈ పథకం ద్వారా రెండు వందల కోట్లు మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, దీన్ని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపోలు, 341 బస్ స్టేషన్‌ల్లో సంబురాలు నిర్వహించనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలనలో అమలు చేసిన మొట్టమొదటి పథకం మహా లక్ష్మి పథకం అని, ఈ పథకం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమలవుతుందన్నారు. ఆర్టీసీలో ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, వీటి విలువ రూ. 6700 కోట్లు -మిగతా 3 లో

## రెండో రోజు అదే రగడ ..

- అపరేషన్ సిందూర్ పై చర్చకు విపక్షాల పట్టు



న్యూ ఢిల్లీ
లోక్‌సభ, రాజ్యసభలో నిన్న ప్రారంభమైన కొన్ని నిమిషాల వ్యవధిలోనే వాయిదా పడ్డాయి.. ముందుగా మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడగా, ఆ తర్వాత కూడా విపక్షాల నిరసనలు కొనసాగడంతో ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు.. కాగా స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన నిన్న ప్రారంభమైన లోక్‌సభ ప్రారంభమైన నిమిషాల్లోనే విపక్ష సభ్యుల ఆందోళన వాయిదా తీర్మానాలు చర్చించాలని పట్టు పట్టారు..కాంగ్రెస్ సహా ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ, ఆపరేషన్ -మిగతా 3 లో



## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


- చేసిన పనులపై ఎప్పటికప్పుడు వివరించాలి
- పెద్ద ఎత్తున కార్యక్రమాలపై వివరించేలా ప్రచారం
- సమాచారశాఖ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

హైదరాబాద్
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో -మిగతా 3 లో

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై

# వెనకడుగు లేదు

### ఎలాటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం



- అవసరమైతే న్యాయ పోరాటానికి కూడా వెనకాడం
- కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి
- రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు
- మీడియాతో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క


హైదరాబాద్,–
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని అన్నారు. కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ -మిగతా 3 లో



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 'సుప్రీం' నోటీసులు..!

- ఆ విషయంలో స్పష్టత ఇవ్వాలని సూచన..!

న్యూఢిల్లీ,
రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా తమ నిర్ణయం చెప్పాలని కోర్టులు ఆదేశించవచ్చా? అన్న అంశంపై సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ మేరకు అభిప్రాయం తెలియజేయాలంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై విచారణ జరిపింది. వారంలోగా ఈ విషయంలో స్పందన చెప్పాలని ఆదేశించింది.ఈ అంశం రాష్ట్రానికి మాత్రమే కాదని.. దేశానికి సంబంధించిన విషయాన్ని గమనించాలని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. -మిగతా 3 లో



## బీజేపీది బీసీ వ్యతిరేక వైఖరి

- అందుకే రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోంది
- బీసిల కోసం అవసరమైతే ఎంపిలు రాజీనామా చేయాలి
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అసాధ్యం అనడం బీజేపీ అసలు స్వరూపాన్ని బయటపెడుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బిజెపి మాట్లాడుతున్న తీరు దాని బిసి వత్యిరేకతను బయటపెట్టిందన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో ఇదే విధమైన రిజర్వేషన్లు అమలు -మిగతా 3 లో

## బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలు వైఖరి

- బీసీల సంఖ్యను తగ్గించి చూపడంలో కాంగ్రెస్ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది
- ఒక్క హామీని కూడా అమలు చేయకుండా బీసీలకు తీవ్రమైన అన్యాయం
- ప్రతి సందర్భంలో చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించింది
- బీఆర్ఎస్ పార్టీ



హైదరాబాద్
స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ మొదలుకొని బీసీ డిక్లరేషన్ వరకు అడుగడుగునా బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలు వైఖరి అని బీఆర్ఎస్ పార్టీ ధ్వజమెత్తింది. అందుబాటులో ఉన్న బీసీ నేతలతో కేటీఆర్ సమావేశమై బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసంపై చర్చించారు.బీసీలకు 42 -మిగతా 3 లో

## కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్..

- ఆ 199 కోట్లకు పన్ను కట్టాల్సిందే..!



న్యూఢిల్లీ,
కాంగ్రెస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది. తమ పార్టీకి విరాళంగా వచ్చిన రూ.199 కోట్ల డబ్బుపై పన్ను మినహాయంపు కోసం చేస్తున్న ప్రయత్నం బెడిసికొట్టింది. మంగళవారం ఆదాయ పన్ను అప్పిల్లేట్ ట్రిబ్యునల్ ఆ పార్టీ అప్పీల్‌ను తిరస్కరించింది. గతంలో ఆదాయ పన్ను అధికారులు తీసుకున్న నిర్ణయాన్నే ట్రిబ్యునల్ సమర్థించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్‌కు రిలీఫ్ ఇవ్వబోమని తేల్చి చెప్పింది. దాంతో, ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు కాంగ్రెస్ నేతలు.కేంద్రంలో వరుసగా మూడో పర్యాయం అధికారం కోల్పోయిన -మిగతా 3 లో

# బిహార్‌లో 52 లక్షల ఓటర్ల తొలగింపు..

## సీఈసీ ఎందుకిలా చేసిందంటే..!



**న్యూఢిల్లీ --ప్రజా స్వేచ్ఛ**
బిహార్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రోజురోజుకు ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే పెద్ద సంఖ్యలో విదేశీయులను గుర్తించిన కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం భారీగా ఓటర్లను తొలగించింది. లక్షా , 10 లక్షలు కాదు ఏకంగా 52 లక్షల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తీసేసింది సీఈసీ. అయితే.. ఈ విషయమై రాజకీయ పార్టీలు ఆందోళన చెందవద్దని.. ఆగస్టు 1వ తేదీ వరకూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తామని తెలిపింది ఎన్నికల సంఘం.బిహార్ రాష్ట్రంలోని ఓటర్ల సంఖ్యను వెల్లడించానికి రెండు రోజుల ముందే కేంద్ర ఎన్నికల సంఘం వడబోతను వేగవంతం చేసింది. ప్రధానంగా రెండు అంశాలను ప్రమాణికంగా తీసుకొని 52 లక్షల ఓటర్లను తొలగించింది. చనిపోయిన, ఇతర నియోజక వర్గాలకు వలస వెళ్లిన వాళ్ల పేర్లను మాత్రమే జాబితా నుంచి తప్పించామని సీఈసీ వెల్లడించింది. రద్దు చేసిన 52 లక్షల మంది ఓటర్లలో 18 లక్షల మంది చనిపోయినవాళ్లు కాగా.. 26 లక్షల మంది ఇతర నియజకవర్గాలకు వలస వెళ్లిన వారు ఉన్నారు. మరో 7 లక్షల మంది రెండు దఫాలుగా ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకున్నారు. దాంతో.. వీళ్లందరి పేర్లను ఉన్నపళంగా తీసేసింది సీఈసీ.సర్ ఆర్డర్ 24.06.2025 ప్రకారం ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 1 వరకూ ఓటర్ల జాబితాపై ప్రజలు తమ అభ్యంతరాలను వ్యక్తం చేయవచ్చు. ఓటర్ల తొలగింపు, జాబితాలో తమ పేర్లు లేకపోవడం వంటి విషయాలను మా దృష్టికి తీసుకువచ్చేందుకు అవకాశం కల్పిస్తున్నాం. ఈ ప్రక్రియ పూర్తయ్యాక తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటిస్తాం. ఆ తర్వాత నుంచి అభ్యర్థులు నామినేషన్ వేసే చివరి రోజు వరకూ కూడా అర్హులైన వాళ్లు కొత్తగా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవచ్చు' అని సీఈసీ ప్రకటనలో పేర్కొంది.

# సుఖోయ్-57పై ఇండియా దృష్టి పెట్టిందా?



**న్యూఢిల్లీ --ప్రజా స్వేచ్ఛ**
భారతీయ వైమానిక దళం ఇవాళ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. మిగ్-21 యుద్ధ విమానాలకు సెప్టెంబర్‌లో వీడ్కోలు పలకనున్నట్లు చెప్పింది. అయితే ఈ నేపథ్యంలో రష్యన్ తయారీకి చెందిన అత్యాధునిక ఫిఫ్త్ జరేషన్ యుద్ధ విమానం సుఖోయ్-57(Su-57)పై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ కోణంలో కొన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల బెంగుళూరులో జరిగిన ఎయిర్ షోలో ఆ వార్ ప్లేన్‌ను ప్రదర్శించారు.

# ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ చర్చ

**-అనూహ్య రాజీనామాకు కారణాలపై ఆరా**
**-లోతైన కారణాలు ఉంటాయని జైరామ్ రమేశ్ అనుమానం**

**న్యూఢిల్లీ, --ప్రజా స్వేచ్ఛ**
ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఎవరికి తోచిన విధంగా వారు విశ్లేషణలు చేస్తున్నారు. ఇంత సడన్‌గా ఎందుకు రాజీనామా నిర్ణయం తీసుకున్నారని ఆరా తీస్తున్నారు. ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామాపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తం చేసింది. అనారోగ్య కారణాలతో వైదొలుగుతున్నట్లు ఆయన చెప్పినప్పటికీ.. అది కారణం కాకపోవచ్చని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ధన్‌ఖడ్ సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు బిజినెస్ అడ్వైజరీ కమిటీకి అధ్యక్షత వహించారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి కిరణ్ రిజిజుతో సహా పలువురు దీనికి హాజరయ్యారు. చర్చ అనంతరం సాయంత్రం 4.30కు మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. అయితే, మరోసారి భేటీకి రిజిజు, నడ్డా రాలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేసిన ధన్‌ఖడ్ మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేశారు. దీన్ని బట్టి సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 4.30 మధ్య ఏదో పెద్ద విషయమే జరిగిందని జైరామ్ రమేశ్ అనుమానం వ్యక్తం చేశారు. రిజిజు, నడ్డా ఉద్దేశపూర్వకంగానే సమావేశానికి



గైర్హాజరయ్యారు. ఈక్రమంలోనే ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖడ్ ప్రకటించారు. ఆరోగ్య కారణాల దృష్ట్యా ఇలా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దాన్ని మనం గౌరవించాలి. కానీ, అందుకు చాలా లోతైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోందని రమేశ్ రాసుకొచ్చారు. తన పదవీకాలంలో రైతుల సంక్షేమంపై ధన్‌ఖడ్ నిర్భయంగా మాట్లాడేవారని రమేశ్ పేర్కొన్నారు. ప్రజాజీవితంలో న్యాయపరమైన జవాబుదారీతనం, సంయమనం గురించి గట్టిగా మాట్లాడారన్నారు. ఆయన నిబంధనలు, ప్రొటోకాల్‌కు కట్టుబడి ఉన్నారన్నారు. సోమవారం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైన సంగతి తెలిసిందే. తొలి రోజు కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్ రాత్రి అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. ఈ క్రమంలోనే ఆయన వైదొలగాలని నిర్ణయించుకోవడం అనుమానాలను కలిగిస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామాతో రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ- ఛైర్మన్‌గా ఉన్న జేడీయూ నేత హరివంశ్ నడిపించనున్నారు. ఉదయం నుంచి ఎగువసభను సజావుగా నడిపించిన ఆయన రాత్రికి తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ముర్ముకు పంపారు. దీంతో ఆయన రాజీనామాపై ప్రస్తుతం తీవ్రంగా చర్చ నడుస్తోంది. అనారోగ్య కారణాలతో పదవి నుంచి దిగిపోతున్నట్లు- ధన్‌ఖడ్ చెప్పినప్పటికీ.. ఆయన రాజీనామాపై ప్రతిపక్ష పార్టీలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఆరోగ్య కారణాలతోనే పదవి నుంచి దిగిపోతున్నట్లు- చెప్పారని.. దాన్ని మనం గౌరవించాలని జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా ఆయన రాజీనామా వెనుక ఏదో లోతైన కారణమే ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

# 'ఆ రాత్రి డొనాల్డ్ ట్రంప్‌తో నాకు చేదు అనుభవం

**వెల్లడించిన నటి మారియా ఫార్మర్**

**న్యూఢిల్లీ --ప్రజా స్వేచ్ఛ**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ఓ రాత్రి తనకు చేదు అనుభవం ఎదురైందని నటి మారియా ఫార్మర్ వెల్లడించారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ కార్యాలయంలో ఒక రోజు రాత్రి ట్రంప్ తనను అదోలా చూశారని ఆమె ఆరోపించారు. ఎప్‌స్టీన్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధపడ్డ సమయంలో ఒక రాత్రి ట్రంప్ తనకు ఆయన ఫోన్ చేశారని మారియా చెప్పారు.అర్జెంటుగా ఆఫీస్‌కు రమ్మనడంతో నైట్ డ్రెస్‌లోనే తాను ఆయన దగ్గరకు వెళ్లానని మారియా చెప్పారు. అప్పటికే ఎప్‌స్టీన్ కార్యాలయంలో ఉన్న ట్రంప్ తన శరీరాన్ని అదోలా చూశారని, తాను షార్ట్స్ ధరించడంతో కాళ్లవైపే చూస్తూ ఉండిపోయారని చెప్పారు. ఈ ఘటన



1995లో జరిగిందని, అప్పుడు తన వయసు 20 ఏళు ఉంటుందని మారియా తెలిపారు. ట్రంప్ తన కాళ్లవైపే చూస్తుండగా అక్కడికి వచ్చిన ఎప్‌స్టీన్ అది చూసి.. 'నోనో.. ఆమె నీకోసం కాదు' అని ట్రంప్‌తో చెప్పారని తెలిపారు.కాగా జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు రేపుతోంది. ఈ కుంభకోణానికి సంబంధించిన ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల చేయాలని అమెరికావ్యాప్తంగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించి మారియా ఫార్మర్ 1996లోనే ఎప్‌స్టీన్, మ్యాక్స్‌వెల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. వారు సెక్స్ ట్రాఫికింగ్ చేస్తున్నారని మీడియాకు వెల్లడించారు. ఇప్పుడు ఏకంగా డొనాల్డ్ ట్రంప్‌పై ఆరోపణలు చేశారు.మారియా ఆరోపణలపై వైట్‌హౌస్ స్పందిస్తూ.. ఎప్‌స్టీన్‌తో స్నేహాన్ని ట్రంప్ వదిలేసి చాలాకాలం అవుతోందని పేర్కొంది. ట్రంప్ ఏనాడూ ఎప్‌స్టీన్ ఆఫీస్‌కు వెళ్లలేదని వైట్‌హౌస్ కమ్యూనికేషన్ డైరెక్టర్ స్టీవెన్ వెల్లడించారు.

# మరో ఎయిరిండియా విమానానికి అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ --ప్రజా స్వేచ్ఛ**
ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కలకలం చోటుచేసుకున్నది. ఎయిర్ ఇండియాకు చెందిన విమానం లో మంటలు చెలరేగాయి. ఢిల్లీ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. మంగళవారం మధ్యాహ్నం విమానంలో ఆక్సిల్లరీ పవర్ యూనిట్‌లో మంటలు వ్యాపించాయి. ఆ విమానంలో ఉన్న ప్రయాణికులు, సిబ్బంది క్షేమంగా ఉన్నారు. హాంగ్‌కాంగ్ నుంచి ఢిల్లీకి వస్తున్న ఫ్లయిట్ ఏఐ 315




విమానంలో మంటలు చెలరేగినట్లు తెలిపారు. ప్రయాణికులు దిగుతున్న సమయంలో ఏపీయూ ఆటోమెటిక్‌గా షట్‌డౌన్ అయినట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. ప్రమాదంలో విమానం కొంత డ్యామేజ్ అయినట్లు అధికార ప్రతినిధులు తెలిపారు. ప్రయాణికులు, సిబ్బంది సురక్షితంగా దిగినట్లు చెప్పారు. విచారణ కోసం విమానాన్ని అక్కడే గ్రౌండ్ చేసినట్లు తెలిపారు. విమానయాన నియంత్రణ సంస్థ ఈ విషయాన్ని చేరవేసినట్లు చెప్పారు.

# హాకీ ప్లేయర్‌పై సామూహిక అత్యాచారం..

**నలుగురు కోచ్‌లు అరెస్ట్**

**సుందర్‌గఢ్ -ప్రజా స్వేచ్ఛ**
ఒడిశా రాష్ట్రం లోని సుందర్‌గఢ్ జిల్లా లో 15 ఏళ్ల హాకీ క్రీడాకారిణి పై ఆమెకు శిక్షణ ఇస్తున్న కోచ్‌లే సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో నలుగురు హాకీ కోచ్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. రూర్కెలా లోని సాయ్ సెంటర్‌లో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితురాలు గడిచిన రెండేళ్లుగా సాయ్ కేంద్రంలో హాకీ శిక్షణ పొందుతోంది. ఈ క్రమంలో జూలై 3న సాయంత్రం స్థానిక స్టేడియంలో కోచింగ్ సెషన్ ముగిసిన తర్వాత నలుగురు కోచ్‌లు ఆ



క్రీడాకారిణిని ఒక లాడ్జికి తీసుకెళ్లారు. అక్కడ వారు తనపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించింది. ఈ విషయం ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలుంటాయని బెదిరించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది.జూలై 21 రాత్రి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు చర్యలు చేపట్టారని, నలుగురు శిక్షకులను అదుపులోకి తీసుకున్నారని భువనేశ్వర్ డీసీపీ ప్రతీక్ సింగ్ తెలిపారు. నలుగురు కోచ్‌లపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. సోమవారం కోర్టులో బాధితురాలి వాంగ్మూలం నమోదు చేశారు. కాగా ఈ ఘటన క్రీడా వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.

# అత్యంత సురక్షితమైన దేశాల్లో మనకంటే మెరుగైన స్థానంలో నిలిచిన పాకిస్థాన్..!



**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**
ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన దేశాల జాబితాలో మనకంటే (భారత్) దాయాది పాకిస్థాన్ మెరుగైన స్థానంలో నిలిచింది. నంబియో సేఫ్టీ ఇండెక్స్ ప్రకారం.. ప్రపంచంలో సురక్షిత దేశాల జాబితాలో భారత్ 66వ (55.7 సేఫ్టీ స్కోర్) స్థానంలో ఉండగా, పాక్ 65వ (56.3 సేఫ్టీ స్కోర్) స్థానంలో నిలిచింది.నంబియో భద్రతా సూచిక 147 దేశాలతో తాజాగా జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో ఫ్రాన్స్, స్పెయిన్ మధ్య పైరినీస్ పర్వతాల్లో ఉన్న చిన్న యూరోపియన్ దేశమైన అండోరా (84.7 సేఫ్టీ స్కోర్) తొలిస్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో యూఏఈ (84.5 సేఫ్టీ స్కోర్), ఖతార్ (84.2 సేఫ్టీ స్కోర్), తైవాన్ (82.9 సేఫ్టీ స్కోర్) , ఒమన్ (81.7 సేఫ్టీ స్కోర్) దేశాలు మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయి. ఈ ఐదు దేశాల్లో ప్రపంచంలోనే అత్యంత బలమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఇండెక్స్ డేటా పేర్కొంది. ఆయా దేశాల్లో భద్రతా పరిస్థితులు, నేరాల రేటు, ప్రజల జీవన ప్రమాణాలు పరిగణనలోనికి తీసుకొని ఈ ర్యాంకింగ్స్ ప్రకటించారు. ఈ ర్యాంకింగ్స్‌లో అమెరికా -89, బ్రిటన్ -87, చైనా -15, శ్రీలంక-59, బంగ్లాదేశ్-126 ర్యాంకులు పొందాయి. అమోన్ 147వ స్థానంలో నిలిచింది.

## ధన్‌ఖర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

(మొదటి తరువాయి)

పక్షాన వ్యక్తం కాలేదు. సరికదా ఆయన ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు- వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- అందులో పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని ధన్యవాదాలు చెప్పారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీనివెనక ఉండి ఉంటాయని అనుమానం వ్యక్తంచేసింది.

## రెండో రోజూ అదేరగడ ..

(మొదటి తరువాయి)

సిందూర్‌పై చర్చించాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళనలు చేయడంతో, దిగువ సభ కార్యకలాపాలలను తొలుత మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. అయితే తిరిగి సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష సభ్యులు నిరసనలు కొనసాగించడంతో, స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు . తిరిగి సమావేశమైన ఉభయ సభలలో విపక్షాలు మెట్టు దిగకపోవడంతో నేటికి సభ కార్యక్రమాలను వాయిదా వేశారు.

**రాజ్యసభలోనూ సేమ్ సీన్ .**

ప్రతిపక్ష పార్టీల ఆందోళనల మధ్య రాజ్యసభ కార్యకలాపాలు మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడ్డాయి. రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ సోమవారం రాత్రి ఆకస్మిక రాజీనామా చేయడంపై ప్రతిపక్ష సభ్యుల ఆందోళనల మధ్య ఎగువ సభ ఉదయం కార్యకలాపాలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. తరువాత కూడా నిరసనలు కొనసాగడంతో మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా వేశారు. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ సమావేశాలకు అధ్యక్షత వహించారు. ధన్‌ఖడ్ రాజీనామా, బీహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణ అంశాలపై చర్చ చేపట్టడానికి ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీసులను హరివంశ్ తిరస్కరించారు. దీంతో సభ్యులు సభలోనే ఆందోళన చేపట్టారు..

**మెదటి రోజు**

తొలిరోజున ప్రతిపక్షాలు.. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు డిమాండ్ చేయడంతో ఉభయ సభలు వాయిదా పడిన సంగతి తెలిసిందే. తొలిరోజు నిరసనల మధ్యనే రాజ్యసభ.. షిప్పింగ్ డాక్యుమెంటేషన్ చట్టాలను ఆధునీకరించే లాడింగ్ బిల్లును విజయవంతంగా ఆమోదించింది . హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ సిన్హాపై మోపిన అభిశంసనపై రాజ్యసభలో ప్రసంగించిన అనంతరం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేశారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 'సుప్రీం' నోటీసులు..!

(మొదటి తరువాయి)

శాసనసభ ఆమోదించిన పది బిల్లులను ఆమోదించడంలో గవర్నర్ తీవ్ర జాప్యం చేస్తున్నారంటూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆశ్రయించింది. ఈ విషయంలో విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పును వెలువరించింది. నిర్దిష్ట గడువులోగా బిల్లులపై నిర్ణయం చెప్పాలని.. మూడు నెలల్లోగా ఆమోదించడమే.. తిరస్కరించడమో చేయాలని సూచించింది. ఈ తీర్పు తర్వాత సైతం ఇలాగే చేస్తూ మళ్లీ తమను ఆశ్రయించవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది.రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం.. న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీం కోర్టుకు ఉందని జస్టిస్ జేబీ పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే, సుప్రీం కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి తీవ్రంగా స్పందించారు. అయితే, రాష్ట్రాలు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకునే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు కాలపరిమితి ఎలా విధిస్తారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీంకోర్టును ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 (1) కింద 14 ప్రశ్నలను సంధిస్తూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టును 14 ప్రశ్నలు సంధించారు. తాజాగా అంశంపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్రాల అభిప్రాయాలను కోరింది.

## బీజేపీది బీసీ వ్యతిరేక వైఖరి

(మొదటి తరువాయి)

అయ్యాయి. సుప్రీంకోర్టు ఇందిరా సహనీ కేసులో స్పష్టంగా చెప్పింది రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ప్రమాణితమైన సమాచారం, ఎంపెరికల్ డేటా ఉంటే వారు రిజర్వేషన్ నిర్ణయం తీసుకోవచ్చని అన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసింది, కేబినెట్ ఆమోదం తీసుకుంది, శాసనసభ ఆమోదం పొందింది. గవర్నర్ ఆమోదంతో అది ఇప్పుడు ఢిల్లీలో ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రిజర్వేషన్ల కోసం రాజీనామా చేయాలి. నిజంగా బీసీల పక్షాన నిలబడాలని ఉంటే, రిజర్వేషన్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చూపాలి. లేకపోతే బీసీల పట్ల కుట్ర చేస్తూ ఉంటారని భావించాలని మంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు. అనాడు మండల కమిషన్‌ను వ్యతిరేకించింది బీజేపీయే. ఇప్పుడు మళ్లీ బీసీల రిజర్వేషన్లపై వక్రబుద్ధిని చూపిస్తోంది. తెలంగాణలోని అన్ని బీసీ సంఘాలు ఈ కుట్రను గమనించి రిజర్వేషన్ హక్కులను కాపాడేందుకు ముందుకు రావాలని పొన్నం పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది. మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీల పక్షాన నిలుస్తున్నారు. మా పీసీసీ అధ్యక్షుడు కూడా బీసీ వర్గానికే చెందినవారు. మా వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. అదే సమయంలో, బీజేపీపై విరుచుకుపడుతూ, మీరు ముఖ్యమంత్రి బీసీ అని, సిఎల్పీ నాయకుడు బీసీ అని మభ్యపెడతారు. కానీ పార్టీ అధ్యక్ష పదవిని బీసీ వర్గానికి ఇవ్వని మీరు, మళ్లీ బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు. ఇది మీ అసలు స్వరూపం అని మంత్రి ఆరోపించారు.

# ఉచిత బస్సు ప్రయాణంలో రికార్డు

(మొదటి తరువాయి)

అనిపేర్కొన్నారు. ఇందుకు సంబంధించి రీయింబర్స్‌మెంట్ కూడా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తోందన్నారు.

**పథకం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు**

ఆర్టీసీలో ఎలాంటి ఆటంకాలు లేకుండా కొత్త బస్సులను కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు , కండక్టర్ లు, శ్రామిక్ లు, ఇతర సిబ్బంది అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత , ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయని, దూరపు ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ ఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రతి మహిళా నెలకు 4-5 వేల రూపాయల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటున్నారు.

**సంబురాలు ఘనంగా నిర్వహించాలి**

రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపోలు, 341 బస్ స్టేషన్ లలో సంబురాలు ఘనంగా నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం అన్నారు. బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్లు ప్రదర్శించాలని సూచించారు. ఈ సంబరాల కార్యక్రమాల్లో ఎంపీలు/మంత్రులు/ఎమ్మెల్యేలు/మేయర్లు/వీఐపీలను ఆహ్వానించాలన్నారు. కార్యక్రమంలో మహిళా ప్రయాణీకులు, కూరగాయల విక్రేతలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వ్యాపార మహిళలు, యాత్రికులను భాగస్వామ్యం చేసి ఉత్తమంగా ప్రసగించేవారికి బహుమతితో సత్కరించాలన్నారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన, రంగోలి, చిత్రలేఖనం నిర్వహించి బహుమతులను అందజేయాలన్నారు .ఈ పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని ఐదుగురు ఉత్తమ డ్రైవర్లు , ఐదుగురు ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్‌లు, భద్రతా సిబ్బందిని సత్కరించాలన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై వెనకడుగు లేదు

(మొదటి తరువాయి)

ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కుల గణన నిర్వహించామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించిందని భట్టి అన్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. నోటీ-సులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకోవడానికి రామచందర్ రావు కూడా కారణమంటూ ఇటీవల భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రివార్డుగా బీజేపీ అధిష్టానం ఆయనకు తెలంగాణ చీఫ్ పదవి ఇచ్చిందని ఆరోపించారు. రామచందర్ రావుకు తెలంగాణ చీఫ్ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం ఒకసారి పునరాలోచించాలని భట్టి అన్నారు. భట్టి వ్యాఖ్యలను తప్పుబట్టిన రామచందర్ రావు తన న్యాయవాదితో లీగల్ నోటీ-సులు పంపించారు. మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేకపోతే రూ.25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని రామచందర్ రావు నోటీ-సుల్లో హెచ్చరించారు. దీనిపై క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

(మొదటి తరువాయి)

చెయ్యనివాటిని చేసినట్లుగా గోబెల్స్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగపనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలిపామన్నారు. ఇవేగాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు సన్నబియ్యం, మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా పెంపు, రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించాం. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరునమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశాం. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం. ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్ డిప్యూటీ డైరెక్టర్ మధు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి బీగ్ షాక్..

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ పార్టీకి ఆదాయ పన్నుఉచ్చు బిగుసుకుంటోంది. 2018-19లో పార్టీకి విరాళం రూపంలో రూ.199 కోట్లు వచ్చాయి. ఆ డబ్బుపై తప్పనిసరిగా పన్ను చెల్లించాల్సిందేనని ఆదాయపు పన్ను శాఖ అధికారులు కాంగ్రెస్‌కు స్పష్టం చేశారు. ఇదే విషయమై పలుమార్లు నోటీసులు కూడా పంపారు. అయితే.. కాంగ్రెస్ నాయకత్వం మాత్రం అవి డొనేషన్‌గా వచ్చిన డబ్బులని.. వాటిపై పన్ను విధించడం సమంజసం కాదని వాదిస్తోంది.అంతేకాదు 2019లో కాంగ్రెస్ ఆదాయ పన్ను వివరాలను డిసెంబర్ బదులు నెల ఆలస్యంగా ఫిబ్రవరి 2న సమర్పించింది. ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 13ఏ ప్రకారం రూ.199 కోట్లకు మినహాయింపు ఇవ్వాలని ఐటీ శాఖను కోరింది. అయితే.. అదే ఏడాది సెప్టెంబర్‌లో కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ఒక దాత నుంచి రూ.14.49 లక్షలు విరాళంగా స్వీకరించినట్లు ఆదాయపు పన్ను అధికారులు గుర్తించారు. నియమాల ప్రకారం ఒకరి నుంచి రూ.2 వేలకు మించి తీసుకోకూడదు.

## బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలు వైఖరి

(మొదటి తరువాయి)

శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మోసపూరిత వైఖరినే అనుసరిస్తుందని బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయపడింది. కులగణన నుండి ప్రారంభించి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న ఆర్డినెన్స్ వరకు అన్ని స్థాయిల్లోనూ బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలైన లక్ష్యంగా ఉందని విమర్శించింది.బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో అందుబాటులో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశంలో బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహ పూరిత కార్యక్రమాలపైన కేటీఆర్ విస్తృతంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ కేవలం బీసీలను మోసం చేయాలన్న దురుద్దేశంతోనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పన అంశంలో, ప్రతి సందర్భంలో చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిందని బీసీ నేతలు ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు.తాము తీసుకువచ్చిన చట్టం ఆమోదం పొందదని తెలిసినా, మరోసారి ఆర్డినెన్స్ పేరుతో కొత్త నాటకానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతోందని వారు పేర్కొన్నారు. కులగణన జీవో నుండి గణన ప్రక్రియ వరకు బీసీల సంఖ్యను తగ్గించి చూపడంలో కాంగ్రెస్ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయకుండా బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు.స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంలో కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిందన్నారు. తాము చేపట్టిన ప్రతీ ప్రక్రియలో ఉన్న లోపాలు, లొసుగులు ముందే తెలిసినా, బీసీలను మోసం చేయాలన్న దురాలోచనతో ఇప్పుడు కోర్టుల పేరుతో, చట్టపరమైన నిబంధనలు చూపిస్తూ తప్పించుకోవడానికి కాంగ్రెస్ రంగం సిద్ధం చేస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కులగణన మరింత శాస్త్రీయంగా జరగాలని చెప్పే కాంగ్రెస్ పార్టీ.. అత్యంత లోపభూయిష్టంగా దురుద్దేశపూర్వకంగా నిర్వహించిన కులగణన సర్వేను జాతీయ రోల్ మోడల్‌గా చెప్పడం ద్వారా తెలంగాణ ప్రజలను మోసం చేయడమే కాకుండా, జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతున్నదని నేతలు మండిపడ్డారు. ఒకవైపు 42 శాతం రిజర్వేషన్ల అంశంలో బీసీలను మోసం చేస్తూనే.. బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ సర్కారు అమలు చేయకుండా బీసీలను మభ్యపెడుతుందని బీసీ నేతలు అభిప్రాయపడ్డారు.

## సంపాదకీయం

# సృష్టి.. స్థితి.. లయంలో గాజా

యుద్ధ బీభత్సాన్ని వ్యక్తం చేయలేని భాష ప్రపంచంలోనే ఉండదు. యుద్ధం ఏ స్థాయిదైనా కావచ్చు. అది ఆదిమ తెగల మధ్యదీ కావచ్చు, సమ ఉజ్జీల మధ్యదీ కావచ్చు. భాషలో ఒకపట్టాన వర్ణించలేని యుద్ధాలు చాలా అరుదు. మానవ సమూహాలన్నీ ఏదో ఒక దశలో యుద్ధంతో సహజీవనం చేశాయి. అందుకే వీర కావ్యాలూ గాథలూ లేని మానవ సమూహమే లేదు. కానీ నిరంతర బీభత్సమై, కిరాతకమై, నరమేధమై, సర్వస్వ హననమైన యుద్ధాలు మనుషుల విషాద వ్యక్తీకరణ సామర్థ్యానికే సవాలుగా నిలుస్తాయి. ఆ యుద్ధాలకు దూరంగా నివసించే మనుషులకు అదింకా కష్టంగా మారుతుంది. 2023 అక్టోబరు 7 నుంచి గాజాలో జరుగుతున్న జీవన విధ్వంసంపై ఇంకా గొంతుకలు పూర్తిగా పెగల్లేని పరిస్థితే ఉంది. మాటలకు తడుముకోవటమే ఉంది. వాక్యాల కోసం వ్యాకులత చెందటమే ఉంది. భావాల కోసం భాషలను గాలించటమే ఉంది. దృశ్యాలను ప్రదర్శించలేని అశక్తతే ఉంది. మన అనుభవం పూర్తిగా ఆకళింపు చేసుకోలేని, ఊహించుకోలేని విచ్ఛిన్న, విషాదకర, వివర్ణ పరిస్థితి గాజాలో నెలకొంది. నమ్మశక్యం కాకపోయినా ఇది నిజం! కిందామీదా పడుతూ నిటారు కఠిన కొండ శిలలను ఎక్కి చుట్టూ పరచుకున్న ప్రపంచాన్ని ఎంతమేరకు చూడగలమో అందులో వెయ్యోవంతు స్థాయిలోనే ఇప్పుడు గాజా బీభత్సాన్ని చూడగలం. అది అసంపూర్ణం. అసమగ్రం. అయినా ఆ పరిమిత దృశ్యమే అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. జరుగుతోన్న దారుణాలకూ కిరాతకాలకూ చరిత్ర మూలాల్లోకి వెళ్లేలా చేస్తోంది.సరిహద్దు గోడలనూ, ఇనుపముళ్ల కంచెలనూ పగలగొట్టి హమాస్ తీవ్రవాద ప్రేరేపితులు (2023 అక్టోబరు 7) ఇజ్రాయెల్ భూభాగంలోకి చొరబడి 1200 మందికి పైగా చంపేశారు. ఎంతో మందిని బందీలుగా పట్టుకెళ్లారు. ఆ దారుణాన్ని అందరూ ఖండించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తినీ, సాంస్కృతిక భిన్నత్వాన్నీ మనసావాచాకర్మణా కోరుకునే వారిని నిలువెల్లా కలచివేసిన సంఘటన అది. అయినా హమాస్ లాంటి సంస్థలను ఎదుర్కొనటానికి యుద్ధాన్నే పరిష్కారంగా వారు భావించటం లేదు. ఏదో ఒక మిషతో గాజాపై యుద్ధాలు ప్రకటించటం, దాడులు చేయటం ఇజ్రాయెల్‌కు కొత్తకాదు. 2014 నాటికే గాజాపై 12 సార్లు ఇజ్రాయెల్ యుద్ధానికి పాల్పడిన విషయాన్ని ప్రముఖ ఫ్రెంచ్ చరిత్రకారుడు జీన్ పియర్ ఫిలియు పదేళ్ల కిందటే చెప్పారు. ఆ యుద్ధాల్లో ఇజ్రాయెల్ వేలాది మందిని చంపేసింది. అనేక భౌతిక సౌకర్యాలను విధ్వంసం చేసింది.మధ్య ఆసియాలోనే కాదు, ప్రపంచంలోని ఏ దేశమూ ఇజ్రాయెలంత శత్రుదుర్భేద్యంగా ఉండదు. ఏదో చేస్తారన్న అనుమానంతో, అంచనాతో, ముందుగానే పడగొట్టాలనే ఆలోచనతో చుట్టుపక్కల దేశాలపై దాడులు చేయటంలో ఇజ్రాయెల్‌కు సాటి వచ్చే దేశమేదీ లేదు. అత్యాధునిక ఆయుధాలతో, డ్రోన్లతో, సైబర్ సెక్యూరిటీతో, క్షిపణి రక్షణ వ్యవస్థలతో, పటిష్ఠ గూఢచర్యంతో, అణ్వస్త్రాలతో ఇజ్రాయెల్ నెలకొల్పుకున్న ఆధిపత్యాన్ని సవాల్ చేయగలిగిన పరిస్థితి ఇరుగుపొరుగున కనపడదు. అయినా హమాస్ దాడితో తన అస్తిత్వానికే ముప్పు ఏర్పడిందనే కారణంతో గాజాపై 20 నెలలుగా కనీవినీ ఎరగని రీతిలో దాడులు చేస్తోంది. ఒక చిన్న ప్రదేశంపై చరిత్ర చూడని దాడులకు పాల్పడుతూ ఇప్పటికే 60 వేలకు పైగా మరణాలకు కారణమైంది. ఆహార పదార్థాలను అందనీయటం లేదు. మందులను చేరనీయటం లేదు. వితరణ హస్తాలనూ విరిచేస్తోంది. వేలభవనాలను శిథిలాలుగా మార్చుతోంది. మంచినీరునూ పారనీయటం లేదు. కరెంటుకు అంతరాయాలు సృష్టిస్తోంది. పాఠశాల భవనాలను కుప్పకూల్చుతోంది. ఆసుపత్రులపైనా బాంబుల వర్షం కురిపిస్తోంది. సొరంగాలు పేలుస్తోంది. ప్రాణం నిలుపుకోటానికి అవసరమైన ప్రతిదాన్నీ పనికి రాకుండా చేస్తోంది.గాజా (గాజా స్ట్రిప్) అనేది 140 చదరపు మైళ్ల ప్రాంతం. దాని సృష్టే కృతకమైంది. 1948 నాటి యుద్ధ సమయాన అసంబద్ధ సరిహద్దులతో దాన్ని ఏర్పరచారు. ప్రాచీన నాగరికత చరిత్రలో ఘనమైన పాత్రను పోషించిన ఒక నగరాన్నీ దాని చుట్టుపక్కల ప్రాంతాన్నీ.. విశాల పూర్వ పాలస్థీనాతో సంబంధాలను తెంచి సామాజిక జీవనాడులను ఛిన్నాభిన్నం చేసిన దృశ్యమే 77 ఏళ్లుగా అక్కడ ఉంది. 28 మైళ్ల పొడవు, ఉత్తరాన 4.3 మైళ్ల వెడల్పు, దక్షిణాన 7.8 మైళ్ల వెడల్పు, మళ్లీ మధ్యలో 3.4 మైళ్లకు కుదింపు.. పశ్చిమాన మధ్యధరా సముద్రం.. ఇలా భౌగోళికంగా అసహజ సరిహద్దులను నిర్దేశించిన గాజాకు.. 1948 నుంచి విషాదాలు, వైపరీత్యాలు వెన్నాడుతూనే ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన పరిమితులను అతిక్రమించి పాలస్తీనాకు కేటాయించిన (44శాతం) భూభాగంలో అధికభాగాన్ని 1948లో బలవంతంగా స్వాధీనం చేసుకోవటంతోనే ఇజ్రాయెల్ ఆక్రమణల చరిత్ర మొదలైంది. మరోవైపు గాజా ప్రాంతాన్ని ఈజిప్టు, వెస్ట్‌బ్యాంకు ప్రాంతాన్ని జోర్డాన్ ఆక్రమించటంతో పాలస్థీనా ప్రజలకు తమదంటూ స్వేచ్ఛగా మసలే భూభాగమే లేకుండా పోయింది. ఇజ్రాయెల్ స్వాధీనం చేసుకున్న ప్రాంతాల్లో పాలస్తీనా ప్రజల్లో భయోత్పాతాన్ని కలిగించటానికి వందలాది గ్రామాలను నేలమట్టం చేశారు. ప్రజలను తరిమేసిన తర్వాత గ్రామాల అవశేషాలను లేకుండా చేశారు. చచ్చీచెడి ఎవరైనా పాలస్థీనా వ్యక్తి మమకారంతో స్వప్రాంతానికి వచ్చినా తన గ్రామం ఎక్కడుందో కనిపెట్టలేని దుస్థితికి తీసుకువచ్చారు.ఇజ్రాయెల్ ఘాతుకాలకు భీతావహులై పారిపోయిన ప్రజలు గాజాకు చేరుకున్నారు. 1948కి ముందు గాజాలో 80 వేల మంది ప్రజలు మాత్రమే ఉండేవారు. ఇజ్రాయెల్ తరిమివేయటంతో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని 2,50,000 మంది గాజాకు తరలి వచ్చారు. అప్పటి నుంచీ గాజా శరణార్థుల మెజారిటీ ప్రాంతమైపోయింది. ప్రపంచంలోనే ఒక చిన్న ప్రదేశంలో అత్యధిక శరణార్థులున్న ప్రాంతంగా గాజా మారిపోయింది. అదొక సంక్షుభిత పరిస్థితి. ప్రస్తుతం 24 లక్షలు ఉన్న గాజా జనాభాలో 70 శాతం మంది శరణార్థుల కుటుంబాలకు చెందినవారే! జనాభాలో సగం మంది 18 ఏళ్లలోపు వాళ్లే. కిక్కిరిసిన జనసాంద్రతలో గాజాకు సాటివచ్చే ప్రాంతమే లేదు! 1948 నుంచి 1967 వరకూ గాజా ఈజిప్టు పాలన కింద ఉన్నా తన రాజ్యంలో విలీనం చేసుకోలేదు. గాజా వాసులకు పౌరసత్వాన్నీ ఇవ్వలేదు. స్వేచ్ఛగా ఈజిప్టుకు వచ్చిపోయే పరిస్థితినీ కల్పించలేదు. రహస్య సొరంగాలను తవ్వి ఆ మార్గాల ద్వారా ఈజిప్టులోకి ప్రవేశించి, మారుపేర్లతో కూలీలుగా వెళ్లటం, అక్రమంగా సరుకులు కొనుగోళ్లు, అమ్మకాలు చేయటం జీవన వ్యాపారమైంది. 1988లో హమాస్ ఏర్పడి, 2006లో గాజాలో అధికారాన్ని సొంతం చేసుకున్న తర్వాత సొరంగాల వ్యవస్థ (500 కిలోమీటర్లు) విస్తృతమైంది. సొరంగాలు ఆర్థిక జీవన కేంద్రాలుగా, సమరవ్యూహ%-%రక్షణ క్షేత్రాలుగా మారాయి.

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

- సాయంత్రం సోనియాగాంధీతో భేటీ
- సుదీర్ఘకాలం తరువాత కలుస్తున్న సీఎం
- గతేడాది మార్చి తరువాత మళ్లీ ఇప్పుడేకీలక అంశాలపై చర్చించే అవకాశం
- రేపు ఇండి కూటమి ఎంపీలతో.. ఏఐసీసీ కార్యాలయంలో సమావేశం
- బీసీల 42 శాతం రిజర్వేషన్లపై..పవర్ పాయింట్ ప్రజెంటేషన్




హైదరాబాద్,-ప్రజా స్వేచ్ఛ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంపై పార్టీ అధిష్టానంతో చర్చించనున్నారు. అలాగే రిజర్వేషన్ల పెంపు, ఆవశ్యకతను తెలుపుతూ ఇండి కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. సాయంత్రం 5 గంటలకు ఏఐసీసీ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని పరిస్థితులు, సామాజిక వర్గాల వారీ వివరాలను ఎంపీలకు వివరించనున్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించుకుని కేంద్రానికి పంపిన రెండు బీసీ బిల్లులను ఆమోదించేలా పార్లమెంటులో చర్చ పెట్టాలని ఎంపీలను కోరనున్నారు. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని కూడా కలిసి ఈ అంశంపై మాట్లాడనున్నట్టు సమాచారం. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం సాయంత్రమే సోనియాగాంధీని కలవనున్నారు. సుదీర్ఘకాలం తరువాత ఆమెను సీఎం కలుస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. చివరిగా గత ఏడాది మార్చిలో సోనియాను కలిసిన రేవంత్‌రెడ్డి.. మళ్లీ ఇన్నాళ్ల తరువాత కలుస్తున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టాక సోనియాతో రేవంత్ భేటీ అవుతుండడం మూడోసారి మాత్రమే కావడం గమనార్హం. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై ఆమెతో చర్చించనున్నట్లు సమాచారం.

**ఈ నెల 30న 'ప్రగతి' సమావేశం**

పోలవరం బ్యాక్‌వాటర్ ముంపుపై చర్చ!

ఈ నెల 30న జరగనున్న ప్రగతి సమావేశంలో ప్రధాని మోదీ పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై ప్రభావిత రాష్ట్రాలతో చర్చించే అవకాశాలున్నాయి. ఈ మేరకు మంగళవారం రాష్ట్రాలకు కేంద్రం నుంచి సమాచారం అందింది. వాస్తవానికి ఇప్పటికే రెండు దఫాలుగా ప్రగతి సమావేశం అజెండా నుంచి పోలవరం బ్యాక్ వాటర్ ముంపు అంశం మాయమయింది. ప్రధానమంత్రి స్వయంగా ప్రగతి సమావేశంలో పోలవరం బ్యాక్‌వాటర్ ముంపుపై చర్చిస్తారని రెండు దఫాలుగా సమాచారం ఇచ్చినా, అజెండా నుంచే ఈ అంశం పూర్తిగా మాయమైంది. ఈ నెల 30వ తేదీన జరిగే సమావేశంలోనైనా ఈ అంశం చర్చకు వస్తుందా...? లేక మాయమవుతుందా...? అనే దానిపై డైలమా నెలకొంది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# ఆర్‌టిఐ సమాచార సాధన కమిటీ సభ్యులు మంత్రులతో భేటీ





హైదరాబాద్,

తెలంగాణ – ఆర్‌టిఐ (సమాచార హక్కు) సమాచార సాధన కమిటీ ప్రతినిధి బృందం, చంటి ముదిరాజ్, "టైగర్ చంటి" నాయకత్వంలో, ఇటీవల ఇద్దరు కేబినెట్ మంత్రులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అవినీతిపై పోరాటంలో తమ నిబద్ధతను తెలియజేయడానికి మరియు తమ కార్యక్రమాలకు ప్రభుత్వ మద్దతు కోరడానికి ఈ ఉన్నత స్థాయి సమావేశాలు జరిగాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో ప్రముఖ వ్యక్తి అయిన టైగర్ చంటి, ఈ సమావేశాలలో కమిటీ యొక్క సంకల్పాన్ని స్పష్టం చేశారు. "అవినీతిని ఎదుర్కోవడానికి మేము ముందుకు వచ్చాము," అని ముదిరాజ్ నొక్కిచెప్పారు, ఈ సామాజిక రుగ్మతను నిర్మూలించడానికి సమిష్టి చర్యల ఆవశ్యకతను ఉద్ఘాటించారు. ఆర్‌టిఐ సమాచార సాధన కమిటీలోని కీలక సభ్యులతో కూడిన ప్రతినిధి బృందం, మరింత పారదర్శకమైన మరియు జవాబుదారీ ప్రభుత్వ వ్యవస్థ కోసం తమ దృష్టిని సమర్పించింది. గౌరవప్రదమైన వాతావరణంలో జరిగిన ఈ సమావేశాలు, సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా పౌరులను శక్తివంతం చేయడంతో సహా తమ పనిలోని వివిధ అంశాలను హైలైట్ చేయడానికి కమిటీకి అవకాశం కల్పించాయి. ప్రభుత్వ శాఖల ద్వారా చురుకైన సమాచార వెల్లడి మరియు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

పారదర్శకతను నిర్ధారించడానికి ఆర్‌టిఐ ప్రశ్నలకు తక్షణ ప్రతిస్పందనల ఆవశ్యకతను వారు నొక్కిచెప్పారు. మంత్రులతో జరిగిన చర్చల నిర్దిష్ట వివరాలు వెంటనే వెల్లడి కానప్పటికీ, కమిటీ బ్యూరోక్రాటిక్ అడ్డంకులు మరియు ప్రభుత్వ జోక్యం అవినీతి నిరోధక చర్యలను బలోపేతం చేయగల సంభావ్య ప్రాంతాల గురించి తమ ఆందోళనలను సమర్పించినట్లు తెలుస్తోంది. మంత్రులు కమిటీ యొక్క అంకితభావాన్ని మరియు మంచి పాలనను ప్రోత్సహించడంలో పౌర సమాజ సంస్థలు పోషించే కీలక పాత్రను గుర్తించినట్లు నివేదించబడింది. ఆర్‌టిఐ సమాచార సాధన కమిటీ ప్రజా జీవితంలో ఎక్కువ పారదర్శకత మరియు జవాబుదారీతనం కోసం వాదించడంలో ముందుంది. వారి ప్రయత్నాలలో తరచుగా పౌరులకు ఆర్‌టిఐ దరఖాస్తులను దాఖలు చేయడంలో సహాయపడటం, చట్టంలోని నిబంధనల గురించి అవగాహన కల్పించడం మరియు వ్యత్యాసాలు మరియు అక్రమాలను బహిర్గతం చేయడానికి ప్రజా సమాచారాన్ని నిశితంగా పరిశీలించడం వంటివి ఉంటాయి. కమిటీ లక్ష్యాలకు మద్దతును సమీకరించడంలో టైగర్ చంటి నాయకత్వం కీలక పాత్ర పోషించింది. విధాన నిర్ణేతలతో ఆయన బృందం యొక్క చురుకైన అనుబంధం కేవలం వాదనా చర్యలకే పరిమితం కాకుండా, తెలంగాణలో మరియు అంతకు మించి అవినీతి రహిత సమాజం అనే వారి ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వ సంస్థలతో చురుకుగా సహకరించడానికి ఒక సమష్టి ప్రయత్నాన్ని సూచిస్తుంది. ఈ సమావేశాల ఫలితాలపై కమిటీ ఆశావాదం వ్యక్తం చేసింది, మంత్రులతో తమ సంభాషణలు అవినీతిని అరికట్టడానికి మరియు సంస్థలపై ప్రజల నమ్మకాన్ని పెంచడానికి మరింత పటిష్టమైన యంత్రాంగాలకు మార్గం సుగమం చేస్తాయని ఆశిస్తోంది. ఈ చొరవ తెలంగాణలో అవినీతికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో పౌర సమాజం మరియు ప్రభుత్వం మధ్య సహకార వాతావరణాన్ని పెంపొందించడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తు

## ప్రాదేశిక ఎన్నికలపై బిగ్ అప్‌డేట్..
# బ్యాలెట్ పేపర్ల కలర్ ఫిక్స్..!!





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**ప్రజా స్వేచ్ఛ...**
తెలంగాణ హైకోర్టు రాష్ట్రంలో త్వరలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఎలక్షన్స్‌కు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు స్పీడప్ పెంచారు. ఈ క్రమంలో బ్యాలెట్ పేపర్ల కలర్లను ఫైనల్ చేశారు. ఎంపీటీసీకి గులాబీ, జెడ్పీటీసీకి తెలుపు రంగు బ్యాలెట్‌ని యోగించనున్నారు. దీనిపై ఇప్పటికే జిల్లా అధికారులకు ఆదేశాలు అందాయి. ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్‌సిబ్బందిని నియమిస్తున్నారు. పోలింగ్, బ్యాలెట్‌పేపర్, బ్యాలెట్‌బాక్సులు, స్టేషనరీ తదితర వాటన్నింటినీ మరోసారి సరిచూసుకొని సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.

**400 మందికి ప్రిసైడింగ్ అధికారి**
ఒక పోలింగ్‌కేంద్రంలో 400 మంది వరకూ ఓటర్లు ఉంటే ఒక ప్రిసైడింగ్‌అధికారి, నలుగురు పోలింగ్‌అధికారులను నియమించనున్నారు. 400 నుంచి 600 వరకూ ఓటర్లు ఉంటే ఒక ప్రిసైడింగ్‌ఆఫీసర్, ఐదుగురు పోలింగ్‌అధికారులను నియమిస్తారు. ఓటు వేసేటప్పుడు ఓటరు ఎడమ చేతి చూపుడు వేలుకు సిరా వేస్తారు. బాణం క్రాస్మార్క్‌బ్బరు స్టాంపుతో ఓటు వేస్తారు. మొదట ఎంపీటీసీకి ఓటు వేసిన తర్వాత జెడ్పీటీసీ బ్యాలెట్‌పేపర్‌ఇస్తారు. ఒకే సారి రెండు బ్యాలెట్‌పేపర్లు ఇవ్వరు. ఓటు ఎవరికీ కనిపించకుండా వేయాల్సి ఉంటుంది. ఇష్టం వచ్చినట్టు చూపించి వేస్తామంటే నిబంధనలు అంగీకరించవు. ప్రతి బ్యాలెట్‌పేపర్ వెనకాల ప్రిసైడింగ్‌అధికారి తప్పకుండా సంతకం చేయాల్సి ఉంటుంది. ప్రతి బ్యాలెట్ పేపర్ వెనుక ప్రత్యేక గుర్తు ఒక వలయంలో భిన్నంగా ఉంటుంది. ఇందులో గణితంలో భాగాహారం విధానంలో పైన మండల ప్రజా పరిషత్కోడ్, కింద జిల్లా ఎన్నికల అధికారి ఆమోదించిన పోలింగ్‌స్టేషన్ నంబర్ ఉంటుంది.

**ముగ్గురు ఎంపీటీసీలకు ఒక రిటర్నింగ్ అధికారి**
మూడు అంత కంటే ఎక్కువ కానీ తక్కువ ఉన్న ఎంపీటీసీలకు ఆయా జిల్లాల్లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఒక గెజిటెడ్‌అధికారిని రిటర్నింగ్‌ఆఫీసర్‌గా నియమిస్తారు. జెడ్పీటీసీకి మరో రిటర్నింగ్‌అధికారిని నియమిస్తారు. ఎంపీటీసీ స్థానాల రిటర్నింగ్‌అధికారులందరూ జెడ్పీటీసీ రిటర్నింగ్‌అధికారికి సహాయ రిటర్నింగ్‌ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు. 2018 తెలంగాణ పంచాయతీరాజ్‌చట్టం 243(3) ప్రకారం ఏ అభ్యర్థి కూడా ఒక మండల ప్రజాపరిషత్లేదా జిల్లా ప్రజా పరిషత్‌లోని ఒకటి కంటే ఎక్కువ ప్రాదేశిక నియోజకవర్గాలకు పోటీ చేయొద్దని స్పష్టం చేస్తోంది. ప్రతి ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థి నామినేషన్వేసేందుకు కనీసం ఒక రోజు ముందుగా ఎన్నికల వ్యయం కోసం ప్రత్యేకంగా బ్యాంకులో ఖాతా తెరిచి, ఖాతా నంబర్నామినేషన్వేసే సమయంలో ఆర్‌వోకు రాత పూర్వకంగా ఇవ్వాలి. ఎన్నికల వ్యయం మొత్తం ఈ ఖాతా ద్వారా మాత్రమే చేయాలి. అభ్యర్థి సొంత నిధులతో సహా ఇతర మార్గాల ద్వారా వచ్చిన డబ్బును సైతం ఈ ఖాతాలో జమ చేసి ఖర్చు పెట్టాల్సి ఉంటుంది.

**పోటీ చేయాలంటే 21 ఏళ్లు నిండాల్సిందే..**
జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్‌కు పోటీ చేసే వారు ఖచ్చితంగా 21 ఏండ్లు నిండి ఉండాలి. ఏదైన గ్రామ సేవలకు కానీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థల అధికారి, ఉద్యోగి, ప్రభుత్వ నిధుల నుంచి సహాయం పొందుతున్న ఏదేని సంస్థలోని ఉద్యోగి, శాసనసభ లేదా పార్లమెంట్‌ఉభయ సభలు చేసిన చట్టం కింద ఏర్పాటైన ఏదైనా సంస్థ కార్యనిర్వాహక సభ్యుడు, ఉద్యోగి, వీరిలో ఎవరు కూడా స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అనర్హులు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువగా ఉన్న వారు సైతం ఈ ఎన్నికల్లో పోటీ చేయొచ్చు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్‌చట్టంలో మార్పు తీసుకొచ్చింది. ఈ సారి నోటా గుర్తు సైతం బ్యాలెట్‌పేపర్‌లో ఉండనుంది.

## ఖిల్లా మైసమ్మ సేవలో ఎమ్మెల్యే సబితమ్మ..



**మహేశ్వరం, ప్రజా స్వేచ్ఛ**
నియోజకవర్గం పరిధిలోని ఆర్ కే పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ మహిళా మండలి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖిల్లా మైసమ్మ బోనాల జాతరలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, ప్రజలకు ఎటువంటి కీడు జరగకుండా ప్రజలందరూ చల్లగా ఉండాలని ఆమె ప్రార్థించారు. అనంతరం దేవాలయం అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, గ్రీన్ హిల్స్ మహిళా మండలి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీగా వాడకట్టు శ్రీకాంత్ గుప్తా



**సనత్ నగర్, ప్రజా స్వేచ్ఛ**
నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా ఈరోజు హర్యానా పూర్వ గవర్నర్ బండారి దత్తాత్రేయ మరియు నేషనల్ ప్రెసిడెంట్ కటకం శ్రీనివాస్ చేతుల మీదుగా జనరల్ సెక్రెటరీగా ఐడి కార్డు మరియు సర్టిఫికెట్ పదవి తీసుకున్న వాడకట్టు శ్రీకాంత్ గుప్తకు అభినందనలు తెలియజేసినారు ఈ కార్యక్రమానికి జనరల్ సెక్రెటరీ కల్వ వీరేందర్, కోశాధికారి సరాఫ్ తులసి రజినీష్ మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా టీం

## మహిళ డిగ్రీ కళాశాలలో వైభవంగా బోనాలు..



**ఆర్మూర్, ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఆర్మూర్ నందు తెలంగాణ ప్రత్యేక పండుగ బోనాలు వేడుక వైభవంగా జరిగింది. విద్యార్థులు అమ్మవారు వేషధారణతో దర్శనమిచ్చారు. పోతరాజు వేషాలు వేసి విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. అధ్యాపకులు, విద్యార్థులు కలశాలలోని సిబ్బంది మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొని బోనాలు పండగను భక్తి శ్రద్ధలతో జరిపి అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమం కళాశాలలో చేయటం విద్యార్థులందరికీ ఎంతో సంతోషాన్ని, నూతన విద్యార్థులకు ఉత్సాహాన్ని ఇచ్చింది అంటూ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. చంద్రిక తెలిపారు. సాంస్కృతిక పరమైన వేషధారణలో ఉన్న విద్యార్థుల నైపుణ్యాన్ని కొనియాడారు. తెలంగాణ ప్రజల ప్రత్యేకతను చాటే బోనాలు పండుగ జరపటం విద్యార్థుల్లో సాంస్కృతిక పరమైన అవగాహన తీసుకురావటం, అలాగే తెలంగాణ ప్రత్యేకతను చాటడం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. చంద్రిక ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ నియోజకవర్గ
# అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి..

-అభివృద్ధి పై ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అబద్దాలు ప్రచారం..
-కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి..
-పట్టణ కాంగ్రెస్ నాయకులు తోపారం భగత్..



**ఆర్మూర్, ప్రజా స్వేచ్ఛ**
ఆర్మూర్ నియోజకవర్గ అధివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిధులు ఇవ్వడం లేదని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు తోపారం భగత్ మంగళవారం అన్నారు. ఆర్మూర్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలతో పాటు ఆర్మూర్ కు కూడా నిధులు ఇస్తున్నారన్నారు. రాకేష్ రెడ్డి నోరు తెరిస్తే అన్ని అబద్దాలు మాట్లాడుతూ కాలమెల్లదీస్తున్నారని మండిపడ్డారు. ఆర్మూర్ కు నిధులు రావడం లేదని సీఎం అభివృద్ధికి సహకరించడం లేదని చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటి వరకు ఆర్మూర్ అభివృద్ధికోసం ఎన్నిసార్లు సీఎం ను కలిశావో చెప్పాలని అన్నారు. అభివృద్ధికి నిధులు కావాలని కోరింది లేదన్నారు. ఇప్పటికైనా రాజకీయ ప్రయోజనాలకు కాకుండా నియోజకవర్గ అభివృద్ధిమీద ధ్యాసపెట్టాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని ప్రతిపేదవాడికి ప్రభుత్వపథకాలు అందే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు కూడా కృషిచేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాల వారికి అభివృద్ధి సాధ్యమని అన్నారు.

## పొన్నారంలో డ్రై.డే...



**మందమర్రి ప్రజా స్వేచ్ఛ**
మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామంలో మంగళవారం డ్రై.డే కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి డ్రమ్ములలో ఉన్న నీటిని పారబోయించారు. అదేవిధంగా ప్లాస్టిక్ కవర్లను పగిలిపోయిన కుండలను వాటిల్లో నీరు నిల్వ ఉంచవద్దని వాటి వల్ల దోమల వృద్ధి చెందాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివో తిరుమల, మేకల లక్ష్మి, ముడి వెల్లి పద్మ, వజ్రమ్మ, కారోబార్ భానుచందర్, ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల ప్రమాద భీమా చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

**భువనగిరి, ప్రజా స్వేచ్ఛ**
గత కొన్ని నెలల క్రితం భువనగిరి, పట్టణం లో 8వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ, కార్యకర్త అయిన రాచమల్ల, భార్గవ తేజ యాక్సిడెంట్ లో మరణించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం యొక్క ఇన్సూరెన్స్ 2లక్షల రూ, చెక్కును మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి, చేతుల మీదుగా, భార్గవ తేజ తల్లి సరోజా కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యాకర్తలు ఎక్కడ కూడా అధైర్య పడకుండ ధైర్యం గా ఉండాలని, ప్రతి పార్టీ కార్యకర్తల కు మాజీ సీఎం కెసిఆర్ ఇన్సురెన్స్ పాలసి చేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి నాయకులు ఇట్టబోయిన గోపాల్ మాజీ కౌన్సిలర్ కాజా ఆజీమోద్దీన్ 8వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాచమల్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లపోచమ్మ దేవాలయం సింహ ద్వారం ప్రారంభం



కూకట్పల్లి, ప్రజా స్వేచ్ఛ

కూకట్ పల్లి నియోజకవర్గం సంగీత్ నగర్ దాతలు దివంగత మాధవరం సుదర్శన్ రావు జ్ఞాపకార్థం శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి ఆలయం సింహ ద్వారం నిర్మించారు. గురువారం మాధవరం అభిలాష్ రావు పాల్గొని నల్లపోచమ్మ దేవాలయం సింహ ద్వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొమ్ము సత్తయ్య, ఆలయ అధ్యక్షులు కొమ్ము రాజు, రాజ్ కుమార్, శివశంకర్, చావ రవి, దేవేందర్, నారాయణ, చందు కిష్టయ్య, గోవిందు, శంకర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ నూతన కార్యవర్గం





కూకట్పల్లి , ప్రజా స్వేచ్ఛ

తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గాన్ని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ రాంప్రసాద్ ప్రకటించారు. అధ్యక్షులుగా కలిదిండి విశ్వనాథరాజు, కార్యనిర్వహక అధ్యక్షులుగా కాసాని వీరేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా విద్య వెంకట్, యోగేష్ ప్రభు, ప్రధాన కార్యదర్శిగా చంద్రహాస్ ఇప్పలపల్లి, సంయుక్త కార్యదర్శిగా మంకర రాజు (ప్రజ్ఞ రాజు), కోశాధికారిగా సుధీర్ కాలనాధభట్ల, కార్యదర్శులుగా మధుసూదన రాజు, శైలజ మిత్ర, కార్యదర్శులు ఇందుకూరి సూర్యప్రభ, ఆమంచి నాగ పరిమళ, వాసర వేణి పరుశురాం,నాంపల్లి వెంకట సాయి, యులుసాని మోహన్ కుమార్, డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి, కార్యవర్గ సభ్యులు ఆదినారాయణ, నారు (కార్టూనిస్ట్), వారణాసి రాంప్రసాద్, సముద్రాల కిరణ్, గౌరవ సలహాదారులుగా హేమ సుందర రావు మంగళాపురపు(సీనియర్ జర్నలిస్ట్), దుర్గం రవీందర్ (జర్నలిస్ట్), పొత్తూరి శ్యామల రాజు, కమలాపురపు విఠల్ రావు తదితరులు నియమితులయ్యారు.

# సంగం బండ & భూత్పూర్ రిజర్వాయర్ల కింద ముంపు గ్రామాలను పర్యవేక్షించిన

**– మంత్రి డాక్టర్ వాకిటి శ్రీ హరి**



మక్తల్ , ప్రజా స్వేచ్ఛ



మక్తల్ నియోజకవర్గం లోని భూత్పూర్ గ్రామ పునరావాస కేంద్రాన్ని ఆర్ & ఆర్ కమిషనర్ తో కలిసి సుడిగాలి పర్యటన చేసిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక డైరీ డెవలప్మెంట్ క్రీడలు యువజన సర్వీసులు మత్స్యశాఖ మంత్రి డా వాకిటి శ్రీహరి భూత్పూర్ గ్రామ పునరావాస కేంద్రాన్ని నీటిపారుదల శాఖ అధికారులతో కలసి ప్రత్యక్షంగా గ్రామ సమస్యలను వివరించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి 2022 నవంబర్ 24 నాడు త్రీ సభ్య కమిటీ ఇచ్చిన నివేదిక శుద్ధ తప్పు అని ఆ నివేదికలో ఆస్తి నష్టం ప్రాణా నష్టం లేదని తెలియజేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రత్యక్షంగా వీక్షించిన ఉన్నతాధికారులను ప్రశ్నించడం జరిగింది. కావున గత 15 సంవత్సరాల కాలం నుంచి గ్రామ ప్రజలు పడుతున్న బాధలను క్షుణ్ణంగా వివరించడం జరిగింది కావున వీలైనంత త్వరగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి గారికి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కే కురుమయ్య గౌడ్ రఘుపతి రెడ్డి వాకిటి నాగప్ప భీమ్ షేన్ రావు కే బతలయ్య రాఘవేందర్ రెడ్డి కె చెన్నాయగౌడ్ కుర్వ నర్సింహా లిక్కి భీమప్ప గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి ఉత్సవం



కురవి ,ప్రజా స్వేచ్ఛ

మహబూబాబాద్ జిల్లా ఉమ్మడి మరిపెడ మండల కేంద్రంలో పోరెత్తిన దాశరథి నినాదాలు...

ఆటపాటలతో సందడి చేసిన కళాకారుల బృంధాం

అంతా తానై వ్యవహరించిన డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుణిగంటి కమలాకర్

ముఖ్య అతిథులుగా హాజరైన రావుల రాంరెడ్డి .

మహాకవి, సాహితీ మూర్తి, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, డాక్టర్ దాశరథి కష్ణమాచార్యుల శతజయంతి వేడుకలు చిన్న గూడూరు గ్రామంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దాశరథి కష్ణమాచార్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఈ సందర్భంగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్యుల జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. నిజాం అరాచకాలను చూడలేక కవిగా, ఉద్యమకారుడిగా అనేక పద్యాలు, పాటలు, కవితలతో సమాజాన్ని జాగృతం చేశారని కొనియాడారు. ఇది నచ్చని నిజాం దాశరథిని నెల్లికుదురు పోలీస్ స్టేషన్లో నిర్బంధించి వేధింపులకు గురి చేయగా అక్కడి నుంచి తప్పించుకున్న దాశరథిని మళ్లీ అరెస్ట్ చేసి నిజామాబాద్ జైలులో నిర్బంధించినట్లు గుర్తు చేశారు. దాశరథి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంపత్, ఎంపీడీవో యాకయ్య, ఇంచార్జ్ హెచ్ఎం రెహమాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, సీపీఐ ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్, ఆయిల్ ఫాంఅడ్వైజర్ కమిటీ మెంబర్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు దొంగరి నరసయ్య, మాజీ ఎంపీటీసీ నీలం శంకరయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చట్ల రామచంద్రు, ఎల్లమ్మఉప్పలయ్య, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు శాగంటి సందీప్, మండల అధ్యక్షులు రాజు ముదిరాజ్, ఉద్యమకారుడు చిత్తారి సోమన్న, ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు కోల శ్రీను, యాదవ సంఘం అధ్యక్షులు బొల్లు వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి పట్ల కిరణ్, జాగృతి జిల్లా యూత్ అధ్యక్షులు గంధసిరి వేణు, పులి నరసయ్య, భూపాల్ నాయక్ టి మండల ఇన్చార్జ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీటీసీలు జడ్పీటీసి వనపర్తి మండలాన్ని కైవసం చేసుకుంటాం

**–బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ**




వనపర్తి జిల్లా ,ప్రజా స్వేచ్ఛ

బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ శ్రీ నారపరాజు రామచంద్ర రావు ఆదేశాల మేరకు ఈరోజు నాగవరం తండాలోని శ్రీనిధి బ్యాంకెట్ హాల్ లో మండల అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై మండల స్థాయి కార్యశాల నిర్వహించడం జరిగింది.మండల కార్యశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేస్తూ పోటీ చేయబోయే అభ్యర్థుల ఎంపిక మరియు గెలుపు కోసమై అనుసరించాల్సిన ప్రణాళికను కార్యాశాలలో దిశా నిర్దేశం చేస్తూ పోటీ చేసే బిజెపి అభ్యర్థులు పక్కా ప్రణాళికతో ప్రచారం కొనసాగించి గ్రామాలలో ప్రతి ఇంటిలో ప్రచారంతో సంబంధం లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులుగా ఉన్నారనే విషయాన్ని గుర్తు చేస్తూ బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మద్దతుగా నిలబడాలని ఓటరు మహాశయులను అభ్యర్థించాలని పిలుపునిచ్చారు.జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో అమలవుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ రక్షణ ఆరోగ్య మరియు మౌలిక వసతుల కల్పన ద్వారా దేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మూడో స్థానానికి చేరుకున్నామని మోడీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల కారణంగా 26.5 కోట్ల మంది అతి తీవ్ర బీదరికం నుండి బయటపడ్డారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నివేదికలు నరేంద్ర మోడీ సంక్షేమ అభివృద్ధి పాలనకు నిదర్శనమని కొనియాడారు.

స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అబద్ధపు హామీలు ఉద్దెర గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనాలో మాత్రం పూర్తిగా వైఫల్యం చెంది రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని ప్రభుత్వం రోజువారి అవసరాల నిమిత్తం ప్రతినెల రిజర్వ్ బ్యాంకు అప్పు ఇవ్వకపోతే అడుగు ముందుకు వేయలేని పరిస్థితి రేవంత్ రెడ్డిదని 16 నెలల పాలనలోనే పూర్తిగా ప్రజా వ్యతిరేకతను మూడకట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ఘోర పరాజయం చెందుతుందని జోస్యం చెప్పారు.మండల కార్యశాలలో జిల్లా ఉపాధ్యక్షులు & స్థానిక ఎన్నికల మండల ప్రభారీ బండారు కుమారస్వామి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి స్థానిక ఎన్నికల మండల కన్వీనర్ జిల్లా అధికార ప్రతినిధి&జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు పోలేమోని బాలరాజ్ ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్ నాయకులు పెద్దబూది రాజేందర్ కొత్ర రాజేష్ కొమారి అంజి కాట్రావత్ వెంకటేష్ నాయక్ లక్ష్మీ కాంత్ రెడ్డి చిన్నయ్య యాదవ్ దేశినేని సత్యనారాయణ రావు రాకేష్ రెడ్డి వారాల సంపత్ మంద సోమన్న చింతకాయల అంజి తిరుమలేష్ లక్ష్మారెడ్డి వెంకటేష్ మధుసూదన్ రెడ్డి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు

# మానుకోటకు దాశరథి పేరు పెట్టాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు**

కురవి : ప్రజా స్వేచ్ఛ



మానుకోట జిల్లాకు దాశరథి పేరు పెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. నా తెలంగాణ కోటిరతనాల వీణ అని నినదించి తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమాలకు ప్రేరణనందించిన గొప్ప విప్లవ కవి దాశరథి అని కొనియాడారు. నాటి నైజాం నిరంకుశ పాలనపై అగ్నిధార కురిపించి ప్రజల్లో ఉద్యమ చైతన్యాగ్ని రగిల్చి తెలంగాణ సాయుదపోరాటంలో ముఖ్యభూమికను పోషించిన దాశరథి పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు దిక్సూచి అని అన్నాడు. మరోవైపు సినిమా పాటలు రాస్తూ గొప్ప కవిగా చలనచిత్ర రంగంలో తనదైన ముద్రవేసుకొని మానుకోట ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన కవి దాశరథి అని పేర్కొన్నారు. ఇంతటి గొప్పవ్యక్తికి తగినంత గుర్తింపు, గౌరవం రాకపోవడం దురదృష్టకరమని విచారం వ్యక్తంచేశారు. 1925లో ఇదేరోజున మానుకోట జిల్లా చిన్నగూడూరులో జన్మించిన దాశరథి నవంబర్ 5, 1987న భువినుండి దివికేగారని అన్నాడు. ప్రస్తుతం దాశరథి శతజయంతి సందర్భంగా అయినా మానుకోట జిల్లాకు దాశరథి మానుకోట జిల్లాగా నామకరణం చేసి ఆమహానుభావుడికి ఘనమైన నివాళులర్పించాలని ఆకాంక్షించారు. ఆదిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని కోరారు.

# బాలికపై లైంగిక దాడి నిందితుడి అరెస్ట్

**నిందితుడు గుజరాత్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు**




శంషాబాద్ , ప్రజా స్వేచ్ఛ

బాలికపై లైంగిక దాడి చేసిన ఘటన ఆర్ జి ఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. సిఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం బెంగళూరు జాతీయ రహదారి బ్రిడ్జి కింద పదేళ్ల బాలిక తన కుటుంబ సభ్యులతో కలిసి యాచిస్తూ( భిక్షాటన) చేస్తు జీవిస్తున్నది. అయితే గుజరాత్ రాష్ట్రానికి చెందిన సంజయ్ అలియాస్ ఇర్ఫాన్ హుస్సేన్( 24 ) కొన్నేళ్ల క్రితం బతుకుదెరువు కోసం శంషాబాద్ కు వలస వచ్చాడు. ఇతను తెల్లవారుజామున మద్యం మత్తులో ఆ బాలిక పై లైంగిక దాడికి ఒడిగట్టాడు. జరిగిన దారుణంపై కుటుంబ సభ్యులు,స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సిఐ బాలరాజు తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని నిందితుడిని అరెస్టు చేశారు. బాలికను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించిన పరీక్షలు నిర్వహించారు. బాలికపై అత్యాచారం జరిగినట్టు వైద్యులు నిర్ధారించారు. నిందితునిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


# బిజినెస్

## లాభాల్లో మొదలై.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు..



బెంచ్ మార్క్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం మార్కెట్లు లాభాల్లో మొదలైనా.. ఆ తర్వాత ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ప్రైవేట్ బ్యాంకింగ్ స్టాక్ లాభపడడంతో నష్టాల నుంచి కాస్త గట్టెక్కాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ ఉదయం 82,527.43 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. పొద్దంతా పెరుగుతూ.. తగ్గుతూ వచ్చాయి. ఇంట్రాడేలో 82,538.17 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. కనిష్టంగా 82,110.63 పాయింట్లకు పడిపోయింది. చివరకు 13.53 పాయింట్లు తగ్గి 82,186.81 వద్ద ముగిసింది.నిఫ్టీ సైతం 29.80 పాయింట్లు క్షీణించి 25,060.90 వద్ద స్థిరపడింది. అయితే, ఆగస్టు ఒకటి గడువుకు ముందు అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందం విషయంలో స్పష్టత లేకపోవడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు లాభాల స్వీకరణకు దిగడంతో మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. సెన్సెక్స్ కంపెనీలలో ఎటర్నల్ ర్యాలీ కొనసాగింది. క్యూ-1 లాభాల నేపథ్యంలో షేర్లు 10.56శాతం పెరిగాయి. జొమాటో, బ్లింకిట్ బ్రాండ్‌లను కలిగి ఉన్న ఫుడ్ డెలివరీ ఫాస్ట్-కామర్స్ కంపెనీ ఎటర్నల్ సోమవారం జూన్ త్రైమాసికంలో రూ. 25 కోట్ల లాభాలను నివేదించింది. నిఫ్టీలో బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం క్షీణించగా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ స్వల్పంగా తగ్గింది.నిఫ్టీలో ఎటర్నల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, టైటాన్ కంపెనీ, హిందాల్కో ఇండస్ట్రీస్, భారత్ ఎలక్ట్రానిక్స్ లాభపడ్డాయి. శ్రీరామ్ ఫైనాన్స్, జియో ఫైనాన్షియల్, ఐషర్ మోటార్స్, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్ నష్టపోయాయి. మీడియా ఇండెక్స్ 2.5 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 1.6 శాతం, రియాల్టీ ఇండెక్స్ 1 శాతం, ఆటో ఇండెక్స్ 0.6 శాతం, ఫార్మా ఇండెక్స్ 0.9 శాతం క్షీణించడంతో అన్ని రంగాల సూచీలు నష్టపోయాయి. ఇక గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 0.97 శాతం తగ్గి 68.54కి చేరుకుంది. సోమవారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ( FIIs) రూ.1,681.23 కోట్ల విలువైన షేర్లను విక్రయించగా.. దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.3,578.43 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.

## భారీగా పెరిగిన పసిడి, వెండి ధరలు.. హైదరాబాద్‌లో తులం ఎంత పలుకుతుందంటే..?



గతంలో ఎన్నడూలేని విధంగా రికార్డు స్థాయికి పెరిగిన బంగారం ధరలు ఇటీవల దిగివచ్చాయి. క్రమంగా ధరలు దిగిస్తుండడంతో కొనుగోలుదారులు ఊరట పొందుతున్నారు. అయితే, బంగారం ధరలు ఒకే రోజు భారీగా పెరిగాయి. దాంతో బంగారం మళ్లీ రూ.లక్ష మార్క్ దాటింది. దాంతో కొనుగోలుదారులు బెంబేలెత్తిపోతున్నారు. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం రూ.1000 పెరిగి తులం రూ.లక్ష దాటింది. స్టాకిస్టుల పెద్ద ఎత్తున బంగారం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడడంతో ధరలు పెరిగాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది.24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1000 పెరగడంతో తులానికి రూ.1,00,020కి చేరి నాలుగు వారాల గరిష్ట స్థాయికి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర సైతం రూ.1000 పెరగడంతో తులానికి రూ.99,550కి పలుకుతున్నది. ఇక వెండి ధర భారీగా పెరిగింది. రూ.3వేలు పెరుగడంతో కిలో రూ.1.14లక్షలకు ఎగిసింది. ప్రపంచ మార్కెట్లలో స్పాట్ బంగారం 0.28 శాతం తగ్గి ఔన్సుకు 3,387.42కి చేరాయి. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ వెండి కూడా 0.11 శాతం తగ్గి ఔన్సుకు 38.89కి పడిపోయింది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది మాట్లాడుతూ.. కామెక్స్‌లో బంగారం 3,395 నుంచి 3,383 డాలర్ల మధ్య ట్రేడవుతుందని తెలిపారు. అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంక్ ద్రవ్య విధాన వైఖరిపై యూఎస్ ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పాల్ మార్గనిర్దేశనం, గవర్నర్ బిచెల్ బౌమన్ ప్రసంగాలను పెట్టుబడిదారులు నిశితంగా పరిశీలిస్తారన్నారు.ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లోని కమోడిటీస్ అండ్ కరెన్సీ రీసెర్చ్ విశ్లేషకురాలు రియా సింగ్ మాట్లాడుతూ.. వ్యాపారులు చైనా లోన్ ప్రైమ్ రేట్ డెసిషన్, పీఎంఐ, మన్నికైన వస్తువుల ఆర్డర్‌తో సహా కీలకమైన యూఎస్ స్థూల ఆర్థిక డేటా కోసం నిరీక్షిస్తున్నారన్నారని తెలిపారు. ఇక హైదరాబాద్‌లో బంగారం ధరల విషయానికి వస్తే 22 క్యారెట్ల పసిడి రూ.92,850 ఉండగా.. 24 క్యారెట్ల బంగారం రూ.1,01,290 పలుకుతున్నది. ఇక వెండి ధర కిలోకు రూ.1.28లక్షలు పలుకుతున్నది.

## ఉద్యోగులను ఆకట్టుకోవడంలో టాటా ఫస్ట్

### ర్యాండ్‌స్టడ్ ఎంప్లాయిర్ బ్రాండ్ రీసర్చ్‌లో వెల్లడి




బెంగళూరు,
ఉద్యోగుల ఆకర్షణీయమైన బ్రాండ్‌లో తొలిస్థానంలో టాటా గ్రూపు నిలిచింది. దేశవ్యాప్తంగా అత్యధిక మంది టాటా గ్రూపు సంస్థల్లో పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నారని ర్యాండ్‌స్టడ్ ఎంప్లాయిర్ బ్రాండ్ రీసర్చ్ 2025లో వెల్లడించింది. దేశవ్యాప్తంగా కార్పొరేట్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ర్యాండ్‌స్టడ్ ఈ నివేదికను రూపొందించింది. దీంట్లో తొలిస్థానంలో టాటా గ్రూపు ఉండగా, ఆ తర్వాతి స్థానాల్లో గూగుల్ ఇండియా, ఇన్ఫోసిస్, సామ్‌సంగ్ ఇండియాలు ఉన్నాయి. ఈసారి గూగుల్ తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకోగా, ఇన్ఫోసిస్ మూడో స్థానంతో సరిపెట్టుకున్నది. తొలిసారిగా టాప్-10 జాబితాలో బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చోటు దక్కడం విశేషం. ప్రభుత్వరంగ సంస్థల నుంచి చోటు దక్కించుకున్న తొలి సంస్థ ఎస్బీఐ కావడం విశేషం. దేశవ్యాప్తంగా 3,500 మంది నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ జాబితాను రూపొందించింది. గడిచిన ఆరు నెలల్లో 38 శాతం మంది తమ పాత ఉద్యోగాలకు గుడ్‌బై పలికినట్లు వెల్లడించిన ర్యాండ్‌స్టడ్.. భారత్‌లో ఐటీ, ఐటీఈఎస్, జీసీసీ సెక్టార్‌లో అత్యధిక మంది ఉద్యోగులను ఆకట్టుకుంటున్నది.

## నాలుగో టెస్టుకు ఆకాశ్ దూరం

### సిరాజ్‌తో కొత్త బంతిని పంచుకునేది ఎవరు..?



అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో కీలక మ్యాచ్‌కు ముందే భారత జట్టు కు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లు ఒక్కొక్కరుగా గాయాల బారిన పడుతున్నారు. అనుకున్నట్టుగానే సిరీస్ విజేతను నిర్ణయించే ఓల్డ్ ట్రఫోర్డ్ టెస్టుకు పేసర్ ఆకాశ్ దీప్ దూరమయ్యాడు. గజ్జల్లో గాయం తో ఇబ్బంది పడుతున్న ఆకాశ్ నాలుగో టెస్టుకు అందుబాటులో ఉండడని మేనేజ్‌మెంట్ తెలిపింది. దాంతో సిరాజ్ తో కలిసి కొత్త బంతిని పంచుకునేది ఎవరు? అనేది ఆసక్తికరంగా మారింది.ఇంగ్లండ్ పర్యటనలో సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించాలనుకున్న భారత జట్టు లార్డ్స్‌లో అనూహ్య ఓటమితో సిరీస్‌లో వెనకబడింది. ఈ మ్యాచ్ పోయినా ఓల్డ్ ట్రఫోర్డ్‌లో పంజా విసిరి సిరీస్ సమం చేయాలనుకున్న గిల్ సేనకు జట్టు కూర్పు సమస్య తలెత్తింది. ఎవరిని ఆడించాలి? పేస్ దళంలో ఎవరికి చోటివ్వాలి? అనేది సవాల్‌గా మారింది. బర్మింగ్‌హమ్‌లో సంచలన స్పెల్(9 వికెట్ల)తో ఇంగ్లండ్ నడ్డివిరిచిన ఆకాశ్ గాయంతో ఆ మ్యాచ్‌లో బౌలింగ్ చేయలేదు. అతడి స్థానంలో లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్‌ను ఆడిద్దామనుకుంటే అతడూ నెట్స్‌లో గాయపడ్డాడు. స్క్వాడ్‌లోని ఇతరులపై ఆధారపడాలుకుంటే ఆ అవకాశం కూడా లేకపోయింది. పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ రెడ్డి సైతం మోకాలి గాయంతో స్వదేశం రానున్నాడు. ఈ నేపథ్యంలో ప్రధాన అస్త్రం జస్ప్రీత్ బుమ్రాను తప్పక ఆడించాల్సిన పరిస్థితి. ఆకాశ్ అందుబాటులో లేకపోవడంతో సిరాజ్, బుమ్రాతో పాటు మూడో పేసర్‌గా ప్రసిధ్‌ను తీసుకోవాల్సి రావచ్చు. తొలి మ్యాచుల్లో విఫలమైన శార్దూల్ ఠాకూర్ కూడా నితీశ్ బదులు తుది జట్టులో ఉండే వీలుంది.లార్డ్స్‌లో విజయంతో జోరు మీదున్న ప్రత్యర్థిని నిలువరించాలంటే సమిష్టిగా రాణించాల్సిందే. ఎందుకంటే ఓల్డ్ ట్రఫోర్డ్‌లో గత తొమ్మిది మ్యాచుల్లో ఒక్క విజయాన్ని రుచిచూడలేదు. టీమిండియా.. నాలుగింట ఇంగ్లండ్ గెలుపొందగా.. మరో ఐదు మ్యాచులు డ్రాగా ముగిశాయి. అయితే.. బర్మింగ్‌హమ్‌లో విక్టరీతో నవ చరిత్ర లిఖించిన గిల్ బృందం.. మరోసారి చెలరేగితే స్టోక్స్ టీమ్‌కు కష్టాలు తప్పవు. ఇరుజట్ల మధ్య బుధవారం (జూలై 23న) నాలుగో టెస్టు మొదలవ్వనుంది.

## వాషింగ్టన్ సుందర్ భవిష్యత్ అత్యుత్తమ ఆల్‌రౌండర్..

### ప్రశంసలు కురిపించిన రవిశాస్త్రి..!



టీమిండియా యువ ఆల్‌రౌండర్ వాష్టింగన్ సుందర్‌ను మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి ప్రశంసించాడు. భవిష్యత్‌లో సుందర్ భారత జట్టు అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా మారుతాడని ఆశాభవం వ్యక్తం చేశారు. పరిస్థితులను బట్టి బౌలింగ్ చేయడంతో పాటు సహజంగానే బ్యాటింగ్ చేయగల ప్రతిభ ఉన్న ఆటగాడని తెలిపాడు. ఓర్పు, సాంకేతిక నైపుణ్యం అద్భుతమని.. దాంతో సుదీర్ఘ ఫార్మాట్‌లో విజయం సాధించగలడంటూ ప్రశంసలు కురిపించారు రవిశాస్త్రి.2021లో బ్రిస్బేన్‌లో ఆస్ట్రేలియతో జరిగిన టెస్టులతో అరంగేట్రం చేసిన ఆఫ్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్‌కు అప్పటి నుంచి ఈ ఫార్మాట్‌లో పెద్దగా అవకాశాలు రాలేదు. ఇప్పటి వరకు 11 టెస్టులు ఆడి 545 పరుగులు చేయడంతో పాటు 30 వికెట్లు పడగొట్టాడు. సుందర్ రెడ్‌బాల్ మ్యాచులు మరిన్ని ఆడాల్సిందని.. ముఖ్యంగా భారత్‌లోని టర్నింగ్ పిచ్‌లపై ఆడించాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఐసీసీ రివ్యూలో రవిశాస్త్రి మాట్లాడుతూ తనకు సుందర్ ఆట నచ్చుతుందని.. తొలిసారి అతన్ని చూసినప్పుడు అద్భుతమైన ఆటగాడని అనిపించింది, చాలా సంవత్సరాలు అత్యుత్తమ ఆల్‌రౌండ్‌గా మారే అవకాశం ఉందని తాను చెప్పానని గుర్తు చేశారు. ప్రస్తుతం అతని వయసు 25 సంవత్సరాలేనని.. భవిష్యత్ మరింత టెస్ట్ క్రికెట్ ఆడాల్సిందని తాను అనుకుంటున్నానన్నారు. భారత్, న్యూజిలాండ్‌లాంటి టర్నింగ్ పిచ్‌లపై ప్రమాదకరంగా బౌలింగ్ చేస్తాడని.. కొందరు సీనియర్ స్పిన్నర్ల కంటే మెరుగ్గా రాణిస్తాడని.. అదే సమయంలో బ్యాటింగ్ కూడా బాగా చేస్తాడని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా.. న్యూజిలాండ్‌తో 2024 స్వదేశంలో నాలుగు టెస్టుల సిరీస్‌లోని నాలుగు ఇన్నింగ్స్‌లో 16 వికెట్లు తీశాడు. సుందర్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ సామర్థ్యాన్ని ప్రశంసించాడు. అతన్ని ముందుగానే బ్యాటింగ్‌కు పంపవచ్చని.. సహజంగానే ప్రతిభావంతుడని శాస్త్రి పేర్కొన్నారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎనిమిదో నంబర్ బ్యాట్స్‌మన్ కాకుండా ఆరో నెంబర్‌లోనూ పరుగులు చేయగలడని రవిశాస్త్రి చెప్పుకొచ్చారు.

# స్పోర్ట్స్

## ఐసీసీకి కామన్‌సెన్స్ లేదు.

### ఓవర్ రేటు నిబంధనపై మండిపడిన స్టోక్స్..!



వన్డేలు, టీ20ల్లోనే కాదు ఈమధ్య టెస్టుల్లోనూ స్లో ఓవర్ రేటు జరిమానాలు పెరుగుతున్నాయి. ఈ నిబంధనపై ఇప్పటికే కొందరు కెప్టెన్లు పెదవి విరుస్తుండగా.. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ సైతం మండిపడ్డాడు. భారత జట్టుతో మాంచెస్టర్ టెస్టుకు ముందు అంతర్జాతీయ క్రికెట్ మండలి పై స్టోక్స్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. మీడియా సమావేశంలో స్లో ఓవర్ రేటు విషయాన్ని ప్రస్తావిస్తూ ఐసీసీకి అసలు కామన్‌సెన్స్ లేదని అన్నాడు. అంతేకాదు వివిధ దేశాల్లో స్లో ఓవర్ రేటు రూల్‌ను సవరించాల్సి ఉందని ఇంగ్లీష్ సారథి అభిప్రాయం వ్యక్తం చేశాడు.ఐసీసీ నియమాల ప్రకారం టెస్టుల్లో ఒకరోజు 90 ఓవర్లు వేయాలి. కానీ, లార్డ్స్ టెస్టులో ఇంగ్లండ్ బౌలర్లు 75 ఓవర్లు వేశారంతే. దాంతో, స్లో ఓవర్ రేటు కారణంగా స్టోక్స్ బృందానికి భారీగా జరిమానాతో పాటు డబ్ల్యూటీసీలో రెండు పాయింట్ల కోత కూడా పడింది. ఐసీసీ తీరుతో ఆగ్రహించిన స్టోక్స్.. స్లో ఓవర్ రేటు నియమంలో మార్పులు చేయాల్సిందేనని అన్నాడు. 'ఇంగ్లండ్ మాదిరిగా ఆసియాలో ఇదే రూల్ ఉండదు. అక్కడ స్పిన్నర్లు 70 శాతం ఓవర్లు వేస్తారు. కానీ, బౌన్సీ, పేస్ పిచ్‌లు ఉండే న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లో అది సాధ్యం కాదు. ఇక్కడ పేసర్లు 70 నుంచి 80 ఓవర్లు వేస్తారు. అయితే.. స్పిన్నర్లు తమ కోటాను తక్కువ సమయంలోనే పూర్తి చేయగలరు. అదే పేస్ బౌలర్లు ఎక్కువ సమయం తీసుకుంటారు. కామన్ సెన్స్ ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ విషయం అర్ధమవుతుంది. అందుకే.. ఒక్కో ఖండానికి ఒక్కోలా స్లో ఓవర్ రేటను నిబంధనను సవరించాల్సి ఉంటుంది' అని స్టోక్స్ వెల్లడించాడు.



# పచ్చి నిజాలు మాట్లాడిన అనుపమ

పోస్టర్‌పై అమ్మాయి బొమ్మ కనిపిస్తే థియేటర్‌కు రారు..

వింటున్నారు అనుపమ పరమేశ్వరన్ ఏమంటున్నారో.. పోస్టర్‌పై అమ్మాయి బొమ్మ కనిపిస్తే థియేటర్‌కు ఆడియన్స్ రారు.. స్క్రీన్స్ ఇవ్వరు.. ఓటిటి వాళ్లు కూడా పట్టించుకోరు అంటూ హార్ష్ రియాలిటీపై ఓపెన్ అయ్యారు ఈ బ్యూటీ పరదా సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్‌లో అనుపమ చేసిన ఈ కామెంట్స్ వైరల్ అవుతున్నాయిప్పుడు. టిల్లు స్క్వేర్ తర్వాత తెలుగులో మళ్లీ ఈమె సినిమా చేయలేదు.. తమిళ, మలయాళంలో బిజీ అయిపోయారు.తాజాగా ఈమె నటిస్తున్న పరదా విడుదలకు సిద్ధమైంది. నిజం చెప్పాలంటే ఈ సినిమా ఎప్పట్నుంచో రెడీగానే ఉంది.. కాకపోతే థియేటర్స్ దొరకట్లేదు.. రిలీజ్ డేట్ కూడా దొరకట్లేదు.. ఇదే విషయాన్ని ధైర్యంగా చెప్పారు అనుపమ.ఆగస్ట్ 22న పరదా విడుదల కానుంది. సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కండ్రెగుల దర్శకుడు. అనుపమ కామెంట్స్‌తో ఇండస్ట్రీలో లేడీ ఓరియెంటెడ్ సినిమాల పరిస్థితి ఎంత దారుణంగా ఉందనేది అర్థమవుతుంది.అయితే కథ బలంగా ఉంటే.. ఫీమేల్ సెంట్రిక్ సినిమాలు కూడా రప్ఫాడించిన సందర్భాలు చాలా ఉన్నాయి. మరి పరదా ఏం చేస్తుందో చూడాలిక.




# తిరుపతిలో 'కింగ్‌డమ్' ట్రైలర్ ఈవెంట్..ప్రకటించిన టీమ్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్‌డమ్'. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జూలై 31న ప్రపంచవ్యాప్తంగా తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇప్పటికే టీజర్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ వేడుకను జూలై 26న తిరుపతిలో జరుపబోతున్నట్లు విజయ్ దేవరకొండ ఎక్స్ వేదికగా ప్రకటించాడు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నాడు.

# పవన్ సినిమాలో రాశీ ఖన్నా..

## అధికారికంగా ప్రకటించిన మేకర్స్

టాలీవుడ్‌లో దశాబ్దకాలంగా తనదైన ముద్ర వేసుకున్న కథానాయిక రాశీ ఖన్నాకు ఎట్టకేలకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన నటించే అవకాశం దక్కించుకుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమాలో ఇప్పటికే శ్రీలీల కథానాయికగా నటిస్తుండగా.. మరో కథానాయికగా రాశీ ఖన్నా ఎంపికైనట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమాలో శ్లోక అనే పాత్రలో కనిపించబోతుంది రాశీ. ఈ సందర్భంగా రాశీ ఫొటోను చిత్రయూనిట్ పంచుకుంది. మరోవైపు ఇప్పటికే రాశీ షూటింగ్ సెట్‌లో అడుగు పెట్టి, పవన్ కళ్యాణ్‌తో కలిసి కీలక సన్నివేశాల్లో పాల్గొంటున్నారని సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవన్ కళ్యాణ్-హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.





# రాంచరణ్ నయా ప్లాన్ అదిరిందంతే..

## ఇక అభిమానులకు పండగే

టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో పెద్ది సినిమా చేస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా పెద్ది సెట్స్‌పై ఉండగానే రాంచరణ్ నయా ప్లాన్‌కు సంబంధించిన న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది.ఇంతకీ విషయమేంటంటే రాంచరణ్ ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా ప్లాన్ చేసుకున్నాడట. ఇందులో భాగంగానే కేజీఎఫ్, సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశాలున్నాయని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లాంచ్ కంటే ముందు రాంచరణ్ చేతిలో చాలా సమయం ఉండనుండగా.. ఈ టైంలో పలువురు పాపులర్ డైరెక్టర్లతో కథా చర్చలు జరుపాలని నిర్ణయించుకున్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో న్యూస్ ఒకటి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.అన్నీ అనుకున్నట్టు కుదిరితే రాంచరణ్ మరికొన్ని రోజుల్లో తన కొత్త ప్రాజెక్ట్‌పై ప్రకటన కూడా చేయబోతున్నాడని జోరుగా టాక్ నడుస్తోంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ విడుదలకు ముందే కొత్త సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలనుకుంటున్నాడట రాంచరణ్.మరి ఇదే నిజమైతే రాంచరణ్ పెద్ది సినిమా అప్‌డేట్స్‌తోపాటు రానున్న రోజుల్లో కొత్త సినిమాలకు సంబంధించిన విషయాలను కూడా షేర్ చేసుకోబోతున్నాడన్నమాట. ఇక రాంచరణ్ అభిమానులకు పండగేనన్నమాట. రాంచరణ్ రంగస్థలం తర్వాత సుకుమార్‌తో మరో సినిమాకు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492